క్లుప్తంగా

పీఏఐ డిస్సెమినేషన్ వర్క్‌షాపు



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

ఏలూరు(మెట్రో): పంచాయత్ అడ్వాన్స్‌మెంట్ ఇన్‌డెక్స్ (పీఏఐ) డిస్సెమినేషన్ వర్క్‌షాప్ ఏలూరులో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యం కోసం పీఏఐ ఒక ముఖ్యమైన సాధనమని తెలిపారు. ఈ సూచిక ద్వారా పంచాయతీల పరిపాలన, వనరుల వినియోగం, సేవల అందజేత, సామాజిక–ఆర్థిక అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలు అంచనా వేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా అధికారులు, పంచాయతీ రాజ్ సిబ్బందిని చైర్‌పర్సన్ అభినందించారు.

కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కృష్ణప్రసాద్

ఏలూరు (టూటౌన్): ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కట్నేని లక్ష్మీ కృష్ణ ప్రసాద్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

17 నుంచి సేవా పకడా కార్యక్రమాలు

ఏలూరు (టూటౌన్): సేవా పకడా పేరుతో ఈ నెల 17 నుంచి అక్టోబరు2 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్ తెలిపారు. ఏలూరు అశోక్ నగర్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సీహెచ్ విక్రమ్ కిషోర్, కూరెళ్ల సుధాకర్ కృష్ణ, కట్నేని కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

కంటి చూపు విషయంలో జాగ్రత్తలు అవసరం



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ హేమలత

దెందులూరు: ప్రతి ఒక్కరూ స్పష్టమైన దృష్టి కోసం వ్యక్తిగత భద్రత పాటించాలని ప్రముఖ కంటి వైద్యురాలు హేమలత అన్నారు. మంగళవారం ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి శివాలయం ప్రాంగణం వద్ద మెగా ఉచిత కంటి వైద్య శిబిరం దాతలు, నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమలత మాట్లాడుతూ కంటి శుక్లాల వల్ల అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటారని దాన్ని గమనించుకుని తగిన వైద్య చికిత్సలు పొందాలన్నారు. అనంతరం 38 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ సెక్రటరీ పైడిపాటి శ్రీనివాసరావు, పైడిపాటి శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల తనిఖీ

భీమడోలు: భీమడోలు, పూళ్ల గ్రామాల్లోని బాలికల వసతి గృహాలను మంగళవారం రాత్రి భీమడోలు తహసిల్దార్ బి.రమాదేవి ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహాల్లోని విద్యార్థుల వసతులను ఆమె పరిశీలించారు. భీమడోలులోని బాలికల వసతి గృహం, ఆనంద నిలయాల్లోని 85 మంది విద్యార్థులనుంచి సౌకర్యాలపై ఆరా తీశారు. తాగేందుకు అవసరమైన మంచి నీరు సరఫరా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని బాలికలు తహసీల్దార్ దృష్టికి తీసుకొచ్చారు. మరుగుదొడ్ల డోర్లు పాడై ఉండడం తదితర అంశాలను పరిశీలించారు. బాలికలకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు వారికి చేరేందుకు వార్డెన్లు కృషి చేయాలని తహసీల్దార్ సూచించారు. కార్యక్రమంలో సీఎస్ డీటీ భరత్‌కుమార్, వీఆర్వో వీ ర ప్రతాప్, వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసులు అడ్డగించడంతో కలెక్టరేట్ బయట ఉన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



ఫైర్‌స్టేషన్ సెంటరులో కార్యకర్తలను పంపించి వేస్తున్న సీఐ



ఏలూరు కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లు

రైతు కష్టాలు కూటమికి పట్టవా?

- కూటమి గారడీతో నష్టాల్లో రైతులు
- ఏలూరులో అన్నదాత పోరు సక్సెస్



ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఏలూరు టౌన్: రాష్ట్రంలో రైతన్నలు ఎరువులు సకాలంలో అందక... ఎరువుల బ్లాక్ మార్కెట్‌తో అధిక ధరలకు కొనుగోలు చేయలేక... రోజుల తరబడి ఎరువుల షాపుల చుట్టూ తిరగలేక తీవ్ర అవస్థలు పడుతున్నారని... రైతుల కష్టాలు కూటమి ప్రభుత్వానికి పట్టవా? అంటూ వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు మండిపడ్డారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏలూరులో అన్నదాత పోరు కార్యక్రమాన్ని చేపట్టారు. ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, కైకలూరు నియోజకవర్గాలకు సంబంధించి రైతులు, పార్టీ నేతలు, క్యాడర్‌తో ఏలూరు కలెక్టరేట్ వద్ద కొద్దిసేపు ధర్నా చేశారు. తొలుత ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్‌లో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ నేతలు ఏలూరు ఆర్డీఓకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఏలూరు కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరసన, ధర్నా కార్యక్రమానికి నాలుగు నియోజకవర్గాల నుంచి భారీ సంఖ్యలో రైతులు, పార్టీ నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. రైతులను ఆదుకోవటం, ఎరువులు, గిట్టుబాటు ధరలు కల్పించటంలో విఫలమైన కూటమి ప్రభుత్వ నేతల తీరుపై నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యేలు పుప్పాల వాసుబాబు, కొఠారు అబ్బయ్యచౌదరి, ఏలూరు సమన్వయకర్త మామిళ్లపల్లి జయప్రకాష్ తదితరులు మాట్లాడారు.

పోలీసుల ఆంక్షలు

కూటమి నేతల సూచనలతో పోలీస్ అధికారులు ఏలూరు నగరంలో ఆంక్షలు విధించారు. 30 యాక్ట్, 144 సెక్షన్ అమలులో ఉందనీ... సభలు, సమావేశాలు, ర్యాలీలకు అనుమతులు లేవంటూ సోమవారం రాత్రి ప్రకటన విడుదల చేశారు. మంగళవారం ఉదయం 6.30గంటల నుంచి అన్నదాత పోరు కార్యక్రమానికి ఇతర గ్రామాల నుంచి ఏలూరు రాకుండా పోలీసులు మోహరించారు. రవాణా శాఖ, పోలీస్ అధికారులు, సిబ్బంది సంయుక్తంగా రోడ్డుపై వాహన తనిఖీల పేరుతో హడావుడి సృష్టించారు. ఏలూరు నగరంలోకి వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, రైతులను రాకుండా అడ్డుకున్నారు. ఉంగుటూరు, దెందులూరు, కై కలూరు ప్రాంతాల నుంచి ఏలూరులోకి ప్రవేశించకుండా ఊరిబయట బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్, అమీనాపేట, జూట్‌మిల్లు సెంటర్, పాతబస్టాండ్ సెంటర్, పెదపాడు వంతెన, ఏలూరు శివారు ప్రాంతాల్లోనూ ఏఆర్‌పోలీస్‌తో భారీగా పోలీసు సిబ్బందిని పెట్టి వాహన తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కోమటి విష్ణువర్ధన్, ఏలూరు నగర అధ్యక్షుడు గుడిదేశి శ్రీనివాస్, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నౌడు వెంకటరమణ, జెడ్పీ వైస్ ఛైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకపెయ్యి సుధీర్‌బాబు, జిల్లా అధికార ప్రతినిధి మున్నుల జాన్‌గురునాథ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నెరుసు చిరంజీవి, వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు పల్లి శ్రీనివాస్, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమరాడ స్రవంతి, దెందులూరు నియోజకవర్గం నాయకులు అప్పన ప్రసాద్, జానంపేట బాబు, ఆళ్ళ సతీష్, నిట్టా గంగరాజు, ముంగర సంజీవ్‌కుమార్, వేమూరి జితేంద్ర, బత్తు రత్నకుమారి, వేదకుమారి, జెడ్పీటీసీ నిట్టా నవకాంతం, డీవీఆర్‌కే చౌదరి, కొత్తూరు సూర్యనారాయణ, మేక లక్ష్మణరావు, పల్లెం ప్రసాద్, గణపవరం ఎంపీపీ దండు రామరాజు, పార్టీ అధ్యక్షుడు దండు రాము, జెడ్పీటీసీ కోడే కాళీ, భీమడోలు ఎంపీపీ ఆదాం, భీమడోలు మండల అధ్యక్షుడు రాయపాటి సత్యశ్రీనివాస్, ఉంగుటూరు మండల అధ్యక్షుడు మరడ మంగారావు, వ్యవసాయ విభాగం రాష్ట్ర నాయకులు వెజ్జు వెంకటేశ్వరరావు, బూత్‌వింగ్ మెలశెట్టి బాబ్జి, బీసీ సెల్ నాయకులు పెనుగొండ బాలకృష్ణ, జిల్లా లీగల్ సెల్ ఆర్థి శ్రీనివాస్, సూర్యబలిజ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శెట్టి రాజా, ప్రచార విభాగం ఎస్.సోమరాజు, ఉంగుటూరు వాణిజ్య విభాగం నాయకులు పసుపులేటి సత్యనారాయణ, రైతు విభాగం తమ్మిన శ్రీను, జిల్లా కార్యదర్శి గెడ్డం శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి కంతాలపాటి శ్రీను, పంచాయతీ రాజ్ వింగ్ పుప్పాల గోపి, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి ముదినేపల్లి ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి మండవల్లి ఎంపీపీ పెద్దిరెడ్డి రాము, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శులు సయ్యపురాజు గుర్రాజు, అయినాల బ్రహ్మాజీ, ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి వెంకటేశ్వరరావు, మేధావుల విభాగం కార్యదర్శి బుసనబోయిన వెంకటేశ్వరరావు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బలే నాగరాజు, మైనార్టీ వింగ్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ గాలిబ్, జిల్లా ఉపాధ్యక్షుడు చేబోయిన వీర్రాజు, సెక్రటరీ జయమంగళ కాసులు, కైకలూరు మండల అధ్యక్షుడు సింగంశెట్టి రాంబాబు, ముదినేపల్లి మండల అధ్యక్షుడు బోయిన రామరాజు, మండవల్లి మండల అధ్యక్షుడు బేతపూడి ఏశావు, కైకలూరు టౌన్ అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి దాసరి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి లంకలపల్లి గణేష్, వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఘంటా మోహనరావు, నగర మహిళా అధ్యక్షురాలు జిజ్జువరపు విజయనిర్మల, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఇనపనూరి జగదీష్, జిల్లా ఉపాధ్యక్షురాలు చిలకపాటి డింపుల్, మున్సిపల్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి తంగెళ్ళ రాము, నగర క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు గ్జేవియర్ మాస్టర్, నగర లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రత్తిపాటి తంబి, జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి యశ్వంత్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కిలారపు బుజ్జి, ఐటీ వింగ్ సెక్రటరీ లూటుకుర్తు సుభాష్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొల్లిపాక సురేష్, జిల్లా స్థాయి నాయకులు స్టాలిన్, రాజేష్, పార్వతి, జనార్థన్, ధనుంజయ్, బుద్దాల రాము, కే.తులసీ, ఘంటా రాజేశ్వరరావు, మేతర సురేష్, చవ్వాన అచ్యుత కుమారి, దవులూరి రవి, తోటకూరి కిషోర్, మట్టా రాజు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు, కార్యకర్తలు



ప్లకార్డులతో లీగల్ సెల్ నాయకులు

రాజీవ్ స్నేహ వారధి సమస్యను పరిష్కరించాలి



అండర్ గ్రౌండ్ కాజ్‌వే వద్ద ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు, కార్యకర్తలు

ఏలూరు (టూటౌన్): పట్టణంలోని పవర్ పేటలో ఉన్న రాజీవ్ స్నేహ వారధి అండర్ గ్రౌండ్ కాజ్‌వే సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం మంగళవారం ఆందోళనకు దిగింది. అండర్ గ్రౌండ్ కాజ్‌వే వద్ద పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ నిత్యం వేలాది మంది ప్రయాణించే అండర్ గ్రౌండ్ కాజ్‌వే నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిందన్నారు. పెరిగిన టెక్నాలజీ ఉపయోగించి భూగర్భం నుంచి నీరు రాకుండా నియంత్రించే అవకాశం ఉన్నా కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సాధారణ వర్షానికి సైతం కాజ్‌వే మూతపడడం తో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. నిర్వహణ పేరుతో లక్షలాది రూపాయలు ప్రతి సంవత్సరం కార్పొరేషన్ అధికారులు ఖర్చు పెడుతున్నారని చెప్పారు. ప్రజలకు ఉపయోగం లేని పని కోసం లక్షల ఖర్చులు పెడుతున్న పాలకులు శాశ్వత పరిష్కారం మార్గాలు వెతకడం లేదని విమర్శించారు. నాచు పట్టి జారి పడుతుంటే నిస్సహాయంగా చూడటం మినహా అధికారులు చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పివి రామకృష్ణ, తెల్లం రామకృష్ణ, మొడియం నాగమణి, ఏ శ్యామలారాణి, అరుణ్ కుమారి,కారం భాస్కర్, జే గోపి , ఐ దుర్గారావు, సూర్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సుబ్బమ్మదేవి హైస్కూల్ స్థలాలను కాపాడాలి



సుబ్బమ్మదేవి స్కూలు స్థలం వద్ద ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం ఏలూరు నగర కమిటీ నాయకులు

ఏలూరు (టూటౌన్): సుబ్బమ్మ దేవి హైస్కూల్‌లో పిల్లలు ఆడుకునే ఆట స్థలాన్ని కబ్జాదారుల నుంచి రక్షించాలని పిల్లల ఆట స్థలాన్ని స్కూలుకి అప్పగించాలని సీపీఎం ఏలూరు నగర కమిటీ నాయకులు జె.గోపి, ఎం.ఇస్సాకు డిమాండ్ చేశారు. సీపీఎం ఏలూరు నగర కమిటీ నాయకత్వంలో ఆక్రమణలు గురైన స్థలం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ నగర కమిటీ నాయకులు మాట్లాడుతూ ఏలూరు నగరంలో ప్రభుత్వ స్థలాలను కబ్జా దారుల నుండి రక్షించాలని, దొంగ డాక్యుమెంట్లతో ఏళ్ల తరబడి కోర్టుల నుండి ఆర్డర్లు తెచ్చుకోవడం అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నా చర్యలు తీసుకోకపోవడం నగరపాలక సంస్థ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని విమర్శించారు. దశాబ్దాలుగా సాగుతున్న సుబ్బమ్మదేవి హైస్కూల్ పిల్లల ఆట స్థలాన్ని స్కూలుకి అప్పజెప్పేవరకు సీపీఎం పార్టీ పోరాడుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి.వెంకట్రావు, ఎం.సుధారాణి, కుమారి, సూర్య కిరణ్ పాల్గొన్నారు.

దళితుల సమస్యలను పరిష్కరించాలి



నిట్టా గంగరాజు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

దెందులూరు: దళిత సమస్యలను ఐకమత్యంగా పరిష్కరించాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన నిట్టా గంగరాజు, మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి కోరారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఇటీవల రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన గంగరాజు సతీమణి, దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతాలను అబ్బయ్య చౌదరి సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోత్తడి వేదకుమారి, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్, పార్టీ జిల్లా కార్యదర్శి డీబీఆర్‌కే చౌదరి, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, వైఎస్సార్ సీపీ నాయకులు బత్తులఏసు రాజు, బోదుల స్వరూప్, సనిపల్లి రామకృష్ణ (విష్ణు), గుంపుల ఇశ్రాయేలు, రవి, కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలి



మండల స్థాయి బ్యాంకర్ల సమావేశంలో పాల్గొన్న వివిధ బ్యాంకులు, ప్రభుత్వ శాఖల ప్రతినిధులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ డి.నీలాద్రి బ్యాంకర్లు, వివిధ శాఖల అధికారులకు సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల స్థాయి బ్యాంకర్ల సంయుక్త కమిటీ సమావేశాన్ని మంగళవారం సాయంత్రం స్థానిక ఆర్ఆర్ పేటలోని డీసీసీబీ బ్యాంకు హాలులో నీలాద్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జూన్ 30 నాటికి వార్షిక క్రెడిట్ ప్లాన్ అమలు, వ్యవసాయ మరియు ఇతర ప్రాధాన్యతా రంగ రుణాల కింద పనితీరును సమీక్షించారు. కౌలు రైతులకు/సీసీఆర్‌సీ కార్డు దారులకు రుణాలు ఇవ్వాలని, ప్రధానమంత్రి సూర్య ఘర్ రుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని, సూక్ష్మ క్రెడిట్ ప్రణాళికల ద్వారా డ్వాక్రా రుణ ప్రతిపాదనల కోసం సెర్ప్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, 2025 జూలై మొదటి నుంచి 2025 సెప్టెంబర్ 30 వరకు సురక్ష పథకాల మీద అవగాహన కలిగించారు. ఏలూరు మండలంలో పనిచేసే వివిధ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్లు, డీఆర్‌డీఏ డిపార్ట్‌మెంట్, మెప్మా డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్‌ను ఉపసంహరించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.రవి

ఏలూరు (టూటౌన్): ఓటర్ల హక్కును హరించే ఎస్ఐఆర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి ఎన్నికల కమిషన్‌ను డిమాండ్ చేశారు. స్థానిక పవర్ పేటలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ అధ్యక్షతన మంగళవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎన్నికల ప్రజాస్వామ్యానికి ప్రమాదమని, ఓటర్ల హక్కును హరించే ఎస్ఐఆర్‌ను ఉపసంహరించుకోవాలని, కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి లొంగిపోయే ఎన్నికల కమిషన్ వైఖరి మార్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగమణి, పి రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు జీవరత్నం, భాస్కర్, ముత్యాలమ్మ, వెంకట్రావు, సుధారాణి, నాయకులు సూర్యకిరణ్, ఎ.శ్యామల రాణి, ఇస్సాకు, అరుణ కుమారి, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వాక్‌థాన్

ఏలూరు రూరల్: స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియంలో జేసీఐ జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మంగళవారం వాక్‌థాన్ నిర్వహించారు. ఏలూరు జేసీఐ అధ్యక్షుడు ఎంవీ ఆదిత్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, వాకర్స్ పాల్గొన్నారు. వారంరోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో వాయిస్ ఫర్ డ్యూటీ, హ్యూమెన్ డ్యూటీస్, పిటీషన్ డే తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని కార్యదర్శి సాయిప్రకాష్, కె.శ్రీకాంత్ వెల్లడించారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి



పెయింటర్స్ అడ్డాలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కార్మికులు

ఏలూరు (టూటౌన్): మూసివేసిన భవన నిర్మాణ ఇతర కార్మిక సంఘాల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని పెయింటింగ్ కార్మికుల కన్వీనర్ లొట్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు. స్థానిక ఆర్ఆర్ పేట పెయింటర్స్ అడ్డాలో కరపత్రాల ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ భవన ఇతర నిర్మాణ రంగ కార్మిక సంఘాల్లో భాగమైన ఏలూరు పెయింటింగ్ కార్మికులను, ప్రజా ప్రతినిధులు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో రిజిస్టర్ అయి ఉన్న పెయింటింగ్ కార్మికులకు సంక్షేమ బోర్డు నుంచి రావలసిన నిధులు వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 21న ఇఫ్టూ జిల్లా కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు పెయింటింగ్ వర్కర్స్ నిర్మాణ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మీసాల ప్రసాదు, పాండ్రంకి రాజు, పోరాడ రెడ్డి,పెద్దిరాజు, నాగరాజు, త్రినాథ్, రమేష్, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ (ఇంద్ర)	21.00	30
ఏలూరు - జీడిమెట్ల (ఈసీఐఎల్) (ఇంద్ర)	21.30	38
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	42
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (స్టార్ లైనర్ నాన్‌ఏసీ స్లీపర్)	22.30	18
ఏలూరు - అమరావతి (ఇంద్ర)	19.00	రద్దు

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	28
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.15	4822	28
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	26
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	10.45	4798	20
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	21.15	4802	32
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	28
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	29
ఏలూరు - తిరుపతి	16.00	4830	34

సర్వసభ్య సమావేశంలో సమస్యల ఏకరువు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి

ఉంగుటూరు: మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు పలు సమస్యలపై ఏకరువు పెట్టారు. పదో తరగతి ఫలితాల్లో 95 శాతం తగ్గకుండా తీసుకు రావడానికి కృషి చేయాలని ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అన్నారు. మంగళవారం ఉంగుటూరు మండల పరిషత్ సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గతంలో నాడు–నేడు భవనాల నిర్మాణం పూర్తయిందని, ఉపాధ్యాయలు ఫలితాలు మెరుగునకు కృషి చేయాలన్నారు. ఎంపీటీసీలకు రావాల్సిన గౌరవ వేతనం విడుదల చేయాలన్నారు. ఎంపీడీవో రాజ్ మనోజు మాట్లాడుతూ డిసెంబర్‌లో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో నిధులు అన్నీ ఖర్చు చేసే ప్రణాళికలు తయారు చేయొద్దన్నారు. గ్రామ పంచాయితీలకు భవనాలు పూర్తి కాక ఇబ్బందులు పడుతున్నామని కాకర్లమూడి సర్పంచి వెంకట్రావు, వీఏ పురం సర్పంచి అప్పారావు సమావేశం దృష్టికి తెచ్చారు. త్వరితగతిన పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ ఏఈ కృష్ణమోహన్ సమాధానమిచ్చారు. సగం రేటుకే అదనపు విద్యుత్ లోడులకు అనుమతి ఇస్తున్నామని ఏఈ వేణు తెలిపారు. రహదారి పటిష్టం చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఉప్పాకపాడు ఎంపీటీసీ ఇంటి మంగరాజు కోరారు. వైఎస్సార్ కాలనీలో బోరు వేయాలని చేబ్రోలు సర్పంచి రందే లక్ష్మీ సునీత కోరారు. అధిక వర్షాలకు 482 ఎకరాలు దెబ్బతిన్నాయని 665 మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఏవో ప్రవీణకుమార్ అన్నారు. మండలానికి 1800 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా కేవలం 850 టన్నులు మాత్రమే వచ్చిందని ఏవో వివరించారు. పాస్ పుస్తకాలకు ఆధార్ సీడింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు. ఇరిగేషన్ ఏఈ సుధారాణి, హౌసింగ్ ఏఈ సతీష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, బాదంపూడి ఎంపీటీసీ తప్పెట్ల వరలక్ష్మి, ఎంపీటీసీలు దేవదాసు విజయనిర్మల, దండమూడి ఉషారాణి, రాయిలక్ష్మి, మనసాల నాగమణి తదితరులు సమస్యలను ఏకరవు పెట్టారు. కార్యక్రమంలో సర్పంచులు బండారు సింధు, మిద్దే గంగమ్మ, ఎంఈవో-2 సాయిబాబా, డాక్టర్ మానస తదితరులు పాల్గొన్నారు.